క్లుప్తంగా

డైరీల పంపిణీ



మహదేవపూర్: మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ ఆవరణలో గుడ్ మార్నింగ్ పాఠశాల చెర్మన్ ఎ ంఎం.శశి పాఠశాల తరుపున మండలంలోని విలేకర్లకు డైరీలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విలేకర్లు మిన్ను బాయ్, ముబీన్, దుర్గయ్య, శఫీ, ప్రవీణ్, రాజు, సాంబయ్య, శ్రీనివాస్, జమీల్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

బియ్యం అందజేత



టేకుమట్ల: మండల కేంద్రంలో నిరుపేద కుటుంబానికి చెందిన బోయిని దుర్గయ్య, మచ్చ సరితలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో బాధిత కుటుంబ సభ్యులను హెడ్ కానిస్టేబుల్ కొయ్యడ చంద్రశేఖర్‌గౌడ్ పరామర్శించి, ఒక్కో కుటుంబానికి 25కిలో బియ్యాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నిరుపేదలకు అండగా ఉంటే అంతకుమించిన ఆనందం లేదన్నారు. ఎల్లవేళలా నిరుపేదలకు అండగా ఉంటూ తనవంతు సహాయ సహకారాలు అందిస్తామని భరోసా కల్పించారు. ఆయన వెంట స్థానికులు ఉన్నారు.

కొండగట్టుకు వెళ్లిన హనుమాన్ మాలధారులు



వాజేడు: మండల పరిధిలోని కొప్పుసూరు గ్రామంలో హనుమాన్ దీక్షను చేపట్టిన హనుమాన్ మాలధారులు ఆదివారం ఇరుముడులకు కోసం కొండగట్టుకు వెళ్లారు. నియమనిష్టలతో 41 రోజుల పాటు పూజలు చేసి దీక్షలు పూర్తి కావడంతో కొండగట్టుకు తరలి వెళ్లారు.

బరిమలకు బయల్దేరిన స్వాములు



శాయంపేట : మండల కేంద్రంలోని అయ్యప్ప మాలధారులు ఆదివారం శ్రీమత్స్యగిరి స్వామి ఆలయంలో ఇరుముడి వేసుకుని శబరిమలకు బయలుదేరారు. అయ్యప్ప శరణుఘోష నడుమ గురుస్వామి రాచర్ల ప్రకాశ్ అయ్యప్ప స్వాములకు ఇరుముడి కట్టారు. ఆలయ కమిటీ చైర్మన్ సామల భిక్షపతి, గురుస్వాములు సామల రవీందర్, పసునూటి భిక్షపతి, దిడ్డి రమేష్, బొల్లపల్లి సదానందం, సతీష్, కిషన్, సుమన్, ప్రశాంత్, రాము, ప్రసాద్, ప్రదీప్, ప్రవీణ్, వంశీకృష్ణ, క్రాంతికుమార్ పాల్గొన్నారు.

అధ్వానంగా రహదారి

- గుంతలమయంగా రోడ్డు
- అధికారుల నిర్లక్ష్యం ప్రజలకు శాపం



దొంగలఒర్రె బ్రిడ్జి సమీపంలో ప్రమాదకరంగా ఉన్న గుంత

మంగపేట: మండలంలోని ఏటూరునాగారం–బూర్గంపాడు ప్రధాన రోడ్డుపై ఆర్అండ్‌బీ అధికారుల నిర్లక్ష్యం ప్రజలకు శాపంగా మారింది. ఏటూరునాగారం ఎన్‌హెచ్ 163 నుంచి మండలంలోని బ్రాహ్మణపల్లి జిల్లా సరిహద్దు వరకు గల 34 కిలోమీటర్ల మేర ప్రధాన బీటీ రోడ్డుపై భారీ గుంతలు ఏర్పడి ప్రమాదకరంగా తయారైంది. ప్రధానంగా కమలాపురం ఏటూరునాగారం మధ్య జీడివాగుపై నిర్మించిన కాజ్‌వేపై సీసీ లేచి పోయి ఐరన్ రాడ్లు పైకి తేలి ప్రమాదాలకు నిలయంగా మారింది. మంగపేట కమలాపురం గ్రామాల మధ్య గల దొంగల ఒర్రె బ్రిడ్జి వద్ద ఏర్పడిన గుంతల కారణంగా నిత్యం అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. రోడ్డు ప్రమాదాల్లో ఎంతో మంది అమాయక ప్రజల ప్రాణాలు గాల్లో కలిశాయి. కొందరు దివ్యాంగులుగా మారి దయనీయ స్థితిలో కాలం వెల్లదీస్తున్నారు. మండలంలోని దొంగల ఒర్రె, గంపోనిగూడెం బీసీ హాస్టల్ సమీపంలోని కల్వర్టు, తెలంగాణ అమరవీరుల స్తూపం, తిమ్మంపేట సమీపంలోని పది తూముల మోరీ(కల్వర్టు), చుంచుపల్లి పీహెచ్‌సీ మూల మలుపు, పాలాయిగూడెం సమీపంలోని కల్వర్టు, రాజుపేట కెనరాబ్యాంక్ తదితర ప్రాంతాల్లో గడిచిన 18 నెలల కాలంలో నలుగురికి పైగా మృతి చెందగా 10 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు.

కోట్ల రూపాయల ఖర్చు

ఏటూరునాగారం ఎన్‌హెచ్ 163 నుంచి మండలంలోని బ్రాహ్మణపల్లి జిల్లా సరిహద్దు వరకు గల 34 కిలోమీటర్ల రోడ్డు మరమ్మతులు, బీటీ రెనివల్ కోసం ప్రభుత్వం 2022, 2023 ఆర్థిక సంవత్సరంలో రెండు దఫాలుగా రూ.9.50 కోట్లు మంజూరీ చేసింది. పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ సంవత్సర కాలంగా పనులు చేపట్టకుండా గత మే నెలలో పపనులు ప్రారంభించి పూర్తి చేయకుండా మధ్యలోనే నిలిపేశాడు. గతంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నాసిరకంగా పనులు చేపట్టడంతో రోడ్డుపై భారీ గుంతలు ఏర్పడ్డాయి. కమలాపురం, చుంచుపల్లి, బ్రాహ్మణపల్లి వరకు వివిధ ప్రాంతాల్లో వేసిన తారు లేచి పోయింది. మరమ్మతులు చేయకుండానే చేసినట్లుగా అధికారులు రికార్డులు సృష్టించి సంబంధిత కాంట్రాక్టర్ల నుంచి కమిషన్ తీసుకుని బిల్లులు చెల్లించినట్లు ఆరోపణలు ఉన్నాయి. అదే విధంగా ఈసారి కూడా రోడ్డు పనులు చేయకుండానే బిల్లులు చెల్లించే ప్రయత్నంలో భాగంగానే పనులు పూర్తి స్థాయిలో చేపట్టలేదనే ఆరోపణలు వస్తున్నాయి.



రైతువేదిక వద్ద కల్వర్టుపై ప్రమాదకరంగా ఉన్న రోడ్డు



దొంగలఒర్రె వద్ద రోడ్డుపై ప్రమాదకరంగా గుంత

త్వరలో మేడారం మహాజాతర

మేడారం సమ్మక్క–సారలమ్మ మహాజాతర 2024 ఫిబ్రవరి 21 నుంచి 24 వరకు జరుగనుంది. జాతర ప్రారంభానికి కొద్ది రోజులు మాత్రమే ఉంది. మహాజాతరకు రాష్ట్రంలోని భద్రాద్రికొత్తగూడెం, ఖమ్మం, జిల్లాలతోపాటు ఆంధ్రప్రదేశ్ నుంచి భక్తులు లక్షల సంఖ్యలో మండలం మీదుగా మేడారానికి చేరుకుంటారు. అదే విధంగా మేడారం జాతరకు వచ్చే భక్తులు మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీనర్సింహస్వామిని దర్శించుకుంటారు. దీంతో మండలం మీదుగా మేడారం జాతరకు వచ్చే ఆర్టీసీ బస్సులు, ప్రైవేటు వాహనాలు వేలసంఖ్యలో రాకపోకలు సాగిస్తుంటాయి. జాతర సమీపిస్తున్నా రోడ్డు మరమ్మతులు చేపట్టక పోవడం గమనార్హం. గత మహాజాతర సందర్భంగా రోడ్డు మరమ్మతులకు కేటాయించిన నిధులతో పనులు చేపట్టని కాంట్రాక్టర్, ప్రేక్షక పాత్ర పోషించిన అధికారులు జాతర వరకైనా కనీసం ప్రమాదకరంగా ఏర్పడిన గుంతలను మరమ్మతు చేయాలని ప్రజలు కోరుతున్నారు. జిల్లా స్థాయి అధికారులు, మంత్రి సీతక్క స్పందించి ప్రమాదకరంగా తయారైన రోడ్డుకు మరమ్మతు పనులు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు వేడుకుంటున్నారు.

విచారణ జరిపించాలి



కాంట్రాక్టర్ గడువు ముగిసినా పనులు చేపట్టడంలో నిర్లక్ష్యం చేసినందున కాంట్రాక్టు రద్దు చేసే విధంగా కలెక్టర్ చర్యలు చేపట్టాలి. అదే విధంగా గత మూడేళ్లుగా కాంట్రాక్టర్‌కు చెల్లించిన బిల్లులపై విచారణ జరిపించి నాసిరకంగా పనులు చేసిన కాంట్రాక్టర్‌తో పాటు జరుగని పనులను జరిగినట్లుగా తప్పుడు ఎంబీ రికార్డు చేసిన అధికారులను సస్పెండ్ చేయాలి. 2022, 2023లో మంజూరీ అయిన నిధులతో రోడ్డు మరమ్మతులు చేపట్టే విధంగా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించాలి.

– తాటి విజయబాబు,
పెసా మండల కమిటీ నాయకుడు

బొగ్గుల వాగు ప్రాజెక్టు నీటి విడుదల



నీటిని విడుదల చేస్తున్న ఎంపీపీ మల్హల్‌రావు

మల్హర్: మండలంలోని ఎడ్లపల్లి, రుద్రారం అటవీ ప్రాంతంలో బొగ్గుల వాగు ప్రాజెక్టు నీటిని ఎంపీపీ చింతలపల్లి మల్హల్‌రావు ఇరిగేషన్ అధికారులతో కలిసి ఆదివారం విడుదల చేశారు. యాసంగి సీజన్‌కు ఈ ప్రాజెక్టు ద్వారా 2500 ఎకరాలు సాగు కానున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డీఈఈ సతీష్, ఏఈ రాజేష్, ఏఈఈ రామచంద్రం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితెల రాజయ్య, రైతులు పాల్గొన్నారు.

అన్నదానం



అన్నదానం చేస్తున్న సొసైటీ సభ్యులు, దాతలు

భూపాలపల్లి రూరల్: జిల్లా కేంద్రంలోని అమృత వర్షిణి వృద్ధాశ్రమంలో ఆత్మీయత సేవా సొసైటీ అధ్యక్షుడు మహేందర్ ఆధ్వర్యంలో వృద్ధులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. దాతలు దేశెట్టి సదానందం, రాజేందర్ వారి తండ్రి కొముర‌య్య వర్ధంతి సందర్భంగా అన్నదానంతో పాటు పండ్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ప్రధాన కార్యదర్శి క్రాంతికుమార్, సహాయక కార్యదర్శి శ్రీనివాస్, దాతల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

బండ్ల గణేష్‌కు ఘనస్వాగతం



గణేష్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న రవియాదవ్

ములుగు: మేడారం సమ్మక్క సారలమ్మలను దర్శించుకోవడానికి వచ్చిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, సినీ నిర్మాత, నటుడు బండ్ల గణేష్ ములుగు మండలంలోని గట్టమ్మ ఆలయాన్ని దర్శించుకున్నారు. గట్టమ్మ తల్లి ఆలయం పక్కన ఉన్న సమ్మక్క–సారలమ్మల గద్దెల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు వంగ రవియాదవ్ ఆధ్వర్యంలో పుష్పగుచ్ఛం అందించి ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ కో ఆప్షన్ సభ్యుడు ఎండీ రియాజ్ మీర్జా బేగ్, జిల్లా అధికార ప్రతినిధి, కాశిందేవిపేట సర్పంచ్ ఎండీ అహ్మద్‌పాషా, గండె శ్రీను, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు మామిడిశెట్టి కోటి, పట్టణ అధ్యక్షుడు చింతనిప్పుల భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డుగా కంకలవాగు



చెత్తా చెదారంతో నిండిపోయిన కంకల వాగు

వెంకటాపురం(కె): మండల కేంద్రానికి సమీపంలో ఉన్న కంకల వాగులో పంచాయతీ సిబ్బంది చెత్తాచెదారం వేయడంతో డంపింగ్ యార్డుగా మారింది. కంకల వాగులో దుర్వాసన రావడంతో రహదారి వెంట వెళ్లే రైతులు, గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం రూ.లక్షలు వెచ్చించి నిర్మించిన డంపింగ్ యార్డు నిరుపయోగంగా మారింది. పంచాయతీ సిబ్బంది డంపింగ్ యార్డులో చెత్త వేయకుండా రోడ్డుకు సమీపంలోని కంకల వాగులో వేస్తుండటంతో గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు డంపిగ్ యార్డులో చెత్తను వేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ



ములుగు రూరల్: నివాళులర్పిస్తున్న మంత్రి సీతక్క



మహాముత్తారం: నివాళులర్పిస్తున్న నాయకులు

ములుగు రూరల్: ములుగు మండలం మల్లంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు గోల్కొండ రవి భార్య యశోద అనారోగ్యంతో బాధపడుతోంది. విషయం తెలుసుకున్న రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ(సీతక్క) ఆదివారం పరామర్శించారు. దీంతో పాటు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన ల్యాద వంశీ, గోల్కొండ సంతోష్ కుటుంబాన్ని, వార్డు సభ్యుడు నూనేటి ఐలయ్య తండ్రి కొమురయ్య కుటుంబాన్ని, రోడ్డు ప్రమాదంలో గాయపడిన రవి కుటుంబాన్ని మంత్రి పరామర్శించి ధైర్యం చెప్పారు. మృతుల చిత్రపటాలకు నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, బ్లాక్ నాయకులు పాల్గొన్నారు.

మహాముత్తారం: మండలంలోని మాదారం గ్రామానికి చెందిన సకినాల సమ్మయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబాన్ని ఆదివారం కాంగ్రెస్ నాయకులు పరామర్శించి మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు పక్కల సడువలి, పీసీసీ మెంబర్ బెల్లంకొండ కిష్టయ్య, నాయకులు సమ్మయ్య, పంతకాని సారయ్య, మంచినీళ్ల వెంకటయ్య, భాస్కర్ తదితరులు ఉన్నారు.

12 నుంచి రాముడి అక్షింతల వితరణ



సమావేశంలో పాల్గొన్న గ్రామస్తులు

ఏటూరునాగారం: ఈనెల 12, 13వ తేదీల్లో మండల కేంద్రంలోని 16 వార్డుల్లో అయోధ్య రామయ్య అక్షింతలను ప్రజలకు అందించడం జరుగుతుందని అయోధ్య రామయ్య సేవలకు దామరాజు సమ్మయ్య తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలోని రామాలయంలో అయోధ్యార రామయ్య అక్షింతల వితరణ కార్యక్రమంపై గ్రామస్తులతో చర్చ కార్యక్రమాన్ని చేపట్టారు. వార్డుల వారీగా గ్రామంలో రామసేవలను ఏర్పాటు చేసుకొని ప్రతి గడపకు అక్షింతలను చేరాల పక్కా ప్రణాళిక చేపడుతున్నట్లు సమయ్య తెలిపారు. అందరు కూడా వారి ఇళ్లలో కొన్ని అక్షింతలను కలుపుకొని సిద్ధంగా ఉంచుకోవాలని, తాము ఇచ్చేవాటిని కలుపుకొని ఆశీర్వచనం తీసుకోవాలన్నారు. అంతేకాకుండా ఈ అక్షింతల వితరణ కార్యక్రమానికి స్వచ్ఛందంగా వచ్చి సేవ చేసే అవకాశం కూడా ఉంటుందన్నారు. విద్యార్థులు, మహిళలు, వృద్ధులు, రామభక్తులు తరలిరావాలన్నారు. ఈ కార్యక్రమంలో అర్చకులు నాగేశ్వర్‌రావుశర్మ, సూర్యనారాయణశర్మ, సుదర్శన్‌స్వామి, రాజ్‌కుమార్, గ్రామస్తులు శ్రీకాంత్, కత్తెర శ్రీను, దీనబంధు స్వామి, పిట్టల శ్రీను, అలువాల శ్రీను, రంజిత్, రామకృష్ణ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

టేకుమట్ల: రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలైన సంఘటన మండలంలోని రాఘవరెడ్డిపేటలో ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం మండలంలోని రాఘవాపూర్ గ్రామానికి చెందిన నల్ల రాజిరెడ్డి, మొగుళ్లపల్లి మండలంలోని పర్లపల్లి గ్రామానికి చెందిన కాంతాల రాజిరెడ్డి మండలంలోని వెల్లంపల్లిలో శుభకార్యానికి హాజరై తిరిగి వెళ్తున్నారు. ఈ క్రమంలో రాఘవరెడ్డిపేటలో ద్విచక్ర వాహనం అదుపు తప్పి పడిపోవడంతో నల్ల రాజిరెడ్డికి స్వల్ప గాయాలు కాగా, కాంతాల రాజిరెడ్డికి తీవ్ర గాయాలయ్యాయి. ఎస్సై గట్ల సుధాకర్ సంఘటన స్థలానికి చేరుకుని క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.

APGVB ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్
(ప్రభుత్వరంగ సంస్థ)
ములుగు బ్రాంచ్, ములుగు జిల్లా, ప్రాంతీయ కార్యాలయం : వరంగల్

స్వాధీనతా ప్రకటన రూల్-8(1) క్రింద (స్థిరాస్తి కోసం)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (నం.3 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడే సెక్షన్ 13 (2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ **ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్, ములుగు బ్రాంచ్** యొక్క అధీకృత అధికారియగు దిగువ సంతకందారు **20-05-2023** తేదీ గల డిమాండ్ నోటీసు జారీ చేసి, రుణగ్రహీత **శ్రీ పొరిక శ్రీనివాస్, తండ్రి: సారయ్య** మరియు **పొరిక సునీత, భర్త: శ్రీనివాస్** లను సదరు నోటీసులో తెలిపిన మొత్తం **రూ. 34,49,563/-** **(ముప్పై నాలుగు లక్షల నలభై తొమ్మిది వేల ఐదు వందల అరవై మూడు రూపాయలు మాత్రమే)** మరియు **20-05-2023** నుండి వడ్డీని సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించాల్సిందిగా కోరారు.

రుణగ్రహీత సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13 (4) క్రింద తనకు సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ దిగువ వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు **02 జనవరి 2024**న స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత/గ్యారంటార్‌కు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

సదరు ఆస్తితో ఎలాంటి వ్యవహారము జరుపరాదని ముఖ్యంగా రుణగ్రహీత/ గ్యారంటార్‌ను మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమైనది మరియు సదరు ఆస్తితో జరిపే ఎలాంటి వ్యవహారమైనా **రూ. 34,49,563/- (ముప్పై నాలుగు లక్షల నలభై తొమ్మిది వేల ఐదు వందల అరవై మూడు రూపాయలు మాత్రమే)** మరియు **20-05-2023** నుండి తదుపరి వడ్డీ, దానిపై వ్యయాలు మొ.వి **ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్, ములుగు బ్రాంచ్** చార్జికి లోబడి ఉంటాయి.

స్థిరాస్తి వివరణ

ములుగు జిల్లా, ములుగు రిజిస్ట్రేషన్ ఉప-జిల్లా పరిధిలోని సర్వే నం./ కాసర నం. ములుగు సిటీ లేదా టౌన్‌లోని సర్వే నం.990, ములుగు పీపర్స్ కాలనీలోని ప్లాట్ నం./ ఫ్లాట్ నం./ ఇంటి నం.1-236/1 కలిగిన ఆస్తి యావత్తు మరియు **సరిహద్దులు: ఉత్తరం:** గుగులోత్ చందూలాల్ ఇల్లు, **దక్షిణం:** గుగులోత్ చందూలాల్ ఖాళీ ప్రదేశం, **తూర్పు:** 20 అడుగుల జి.పి. రోడ్డు, **పశ్చిమం:** రోడ్డు.

తేది: 02-01-2024
ప్రదేశం: ములుగు
A/c No: HL-73174773504, PL-73188418908

సం/- అధీకృత అధికారి
ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్

పెండింగ్ చలాన్లు చెల్లించాలి

టేకుమట్ల: అన్ని రకాల వాహనాలపై ఉన్న పెండింగ్ చలాన్లను ప్రభుత్వం కల్పించిన రాయితీలతో వాహనదారులు చెల్లించాలని ఎస్సై గట్ల సుధాకర్ సూచించారు. ఆదివారం మండలంలోని రామకిష్టాపూర్(టి) శివారులో వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వాహన పత్రాలు సరిగా లేని వాహనాలకు, మద్యం సేవించి వాహనాలను నడుపుతున్న వారికి జరిమానా విధించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. మద్యం సేవించి వాహనాలను నడిపితే చట్టపర చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట ఎస్సై అమరేందర్‌రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ చంద్రశేఖర్‌గౌడ్, కానిస్టేబుల్ మహేందర్, టీఎస్ఎస్పీ కానిస్టేబుళ్లు ఉన్నారు.

ఆత్మస్థైర్యానికి దోహదపడనున్న కరాటే

పరకాల : ఆత్మస్థైర్యానికి కరాటే దోహదపడటంతో పాటు ఆరోగ్యంగా జీవించడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. క్రియేటివ్ కరాటే ఆధ్వర్యంలో 32వ ఇంటర్‌స్టేట్ ఓపెన్ కరాటే చాంపియన్ షిప్ 2024 పోటీలను పట్టణంలోని ఇండోర్ గ్రౌండ్‌లో ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జాతీయస్థాయి కరాటే చాంపియన్ షిప్ పోటీలకు పరకాల వేదికగా నిలవడం సంతోషంగా ఉందన్నారు. ప్రతి పాఠశాలలో క్రీడాలను ప్రోత్సహించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. దాడులు జరిగినప్పుడు ఆత్మరక్షణకు కరాటే ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో క్రియేటివ్ కరాటే వ్యవస్థాపకుడు మాడ సంపత్‌కుమార్, కౌన్సిలర్ పంచగిరి జయమ్మ, నాయకులు కొలుగూరి రాజేశ్వర్‌రావు, చిన్నాల గోనాథ్, ఎండీ. రజాక్, కరాటే కోచ్‌లు, క్రీడాకారులు పాల్గొన్నారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
ములుగు :
9705748198
Office mail : wglsakshiadvt@gmail.com

అయోధ్య రాముడి అక్షింతల పంపిణీ



చిట్యాల: అక్షింతల పంపిణీలో భక్తులు



మల్హర్: తాడిచర్లలో..

చిట్యాల: మండలంలోని అందుకుతండా గ్రామంలో కమిటీ అధ్యక్షుడు కాసం రాజిరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఇంటింటికీ తిరిగి అయోధ్య రాముడి అక్షింతలు పంపిణీ చేశారు. గ్రామంలో శోభయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ.. గ్రామంలోని ముస్లింలు జైశ్రీరాం అంటూ నినాదాలు చేయడం అభినందనీయం అన్నారు. ఈ నెల 22న ప్రతి ఒక్కరూ సంబురాలు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు అజ్మీరా నందునాయక్, గేయరచయిత బానోత్ రాజు నాయక్, భక్తులు దాసరి తిరుపతి, సంఘ రఘుపతి, మురారి తిరుపతి, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

సూరారంలో..

మహదేవపూర్: మండలంలోని సూరారంలో సర్పంచ్ లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం రాముడి అక్షింతలను పంపిణీ చేశారు. అనంతరం అలయంలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామభక్తులు, అయ్యప్ప భక్తులు, మద్క ప్రతాప్ రెడ్డి, సూరాం మహేష్ రెడ్డి, చల్ల శ్రీనివాసరెడ్డి, బండం రమేష్‌రెడ్డి, చల్ల రవికుమార్ రెడ్డి, సత్యనారాయణ, రామూర్తి, నరసింహ స్వామి, రమేష్ పాల్గొన్నారు.



మహదేవపూర్: అక్షింతలు పంపిణీ చేస్తున్న భక్తులు

మల్హర్: శ్రీరాముడి అంక్షింతలను ఆదివారం మండలంలోని తాడిచర్ల గ్రామంలో విశ్వహిందూ పరిషత్, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఊరేగింపుగా తీసుకెళ్లి ఇంటింటికీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భజరంగ్‌దళ్ రాష్ట్ర కన్వీనర్ శివరాములు, సమ్మయ్య, భక్తులయ కుక్కడుపు వెంకటేశ్వర్లు, బెజ్జం సతీష్, చంద్రయ్య తదితరులు ఉన్నారు.

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
డి. గణేష్ బాబు (S.R) : 9490002099, 7997958188
పి.చంద్రశేఖర్ (A.C.O) : 8074606274